**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : 27 అక్టోబర్, 2021.

## ఎయిడెడ్ విద్యాలయాలను కొనసాగించాలి.

రాష్ట్రంలో ఎయిడెడ్ విద్యాలయాలకు అందిస్తున్న ప్రభుత్వ గ్రాంట్‌ను నిలిపివేసి ఎయిడెడ్ విద్యాలయాల బాధ్యత నుంచి పూర్తిగా తప్పుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయాన్ని సిపిఐ(ఎం) వ్యతిరేకిస్తున్నది. ఈ అనాలోచిత నిర్ణయం వలన పలు ఎయిడెడ్ పాఠశాలలు మూతబడటం గాని లేదా భారీగా ఫీజులు పెంచి వసూలు చేయడం గాని జరుగుతుంది. వేలాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడింది. వీరిలో అత్యధికులు దళితులు, పేదలు, బాలికలు వున్నారు. గతంలో కూడా ఎయిడెడ్ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే గ్రాంట్‌ను క్రమంగా కుదించడం, వాటిని నిర్వీర్యం చేసే దిశగా చర్యలు చేపట్టడం జరిగిన అన్ని సందర్భాలలోనూ సిపిఎం ఆ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వచ్చింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ముందుకు పోవటం గర్హనీయం. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విశాఖ, ఏలూరు, కాకినాడ తదితర అనేక ప్రాంతాలలో విద్యార్థుల తల్లిదండ్రులు వీధుల్లోకి వచ్చి ఎయిడెడ్ విద్యాలయాలను కొనసాగించాలని ఆందోళనలు చేస్తున్నారు. ఈ పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ప్రజాభీష్టాన్ని పరిగణలోకి తీసుకొని వెంటనే పాత ఉత్తర్వులను రద్దు చేసి ఎయిడెడ్ విద్యాలయాలను కొనసాగించేలా, వాటిని మరింత బలపరిచేలా సముచిత నిర్ణయాలు తీసుకొని తాజా ఉత్తర్వులు ఇవ్వాలని, ఎయిడెడ్ విద్యా సంస్థలను పరిరక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి